
www.prajasakti.com
ప్రజాశక్తి
5
గురువారం 25 జనవరి 2024



రైతు ర్యాలీని జయప్రదం చేయండి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిలభారత రైతు సంఘాల సమాఖ్య, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ రిపబ్లిక్ డే నాడు జరిగే రైతు ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో బుధవారం రైతు సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు, హేమలత మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు చట్టాలను రద్దు చేయాలని కోరుతూ గడచిన సంవత్సరం ఆందోళన చేసిన ఫలితంగా బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు. వ్యవసాయంలో కార్పొరేట్ విధానాన్ని రద్దు చేయాలనీ, ఉచిత విద్యుత్తును కొనసాగించాలనీ, రైతులను నిర్దాక్షిణ్యంగా కారుతో తొక్కించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఉపయోగించే వ్యవసాయ విద్యుత్తుకు స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలనీ, రైతులకు రుణ విమోచన చట్టాన్ని తీసుకురావాలనీ, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, జిల్లా కన్వీనర్‌సు ధాకర్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, ఏఐటియుసి గౌరవాధ్యక్షులు జనమాల గురవయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, శ్రీకాళహస్తి పట్టణ నాయకులు గంధం మణి, వెలివేంద్ర, కుమార్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంగయ్య ఏఐటీయూసీ నాయకులు గోపి, రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బెల్లంకొండ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మించల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ తీర్థ ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి



ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో నేడు జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటికి టీటీడీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 7.30 గంటలకు శ్రీవారి ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలతో ఆలయ మాడవీధుల గుండా పూలు, పండ్లు, స్వామివారి ప్రసాదం తదితర పూజా సామగ్రిని శ్రీరామకృష్ణ తీర్థానికి తీసుకెళతారు. అక్కడున్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు. కాగా, అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, వద్ధుల శ్రేయస్సును దష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతి లేదు. ఈ విషయాన్ని భక్తులు దృష్టిలో ఉంచుకోవాలని కోరడమైనది. కాగా, గోగర్భం డ్యామ్ పాయింట్ నుండి పాపవినాశనం వరకు యాత్రికులను తరలించేందుకు ఏపిఎస్ ఆర్టీసీ దాదాపు 35 బస్సులను ఏర్పాటు చేస్తోంది. గురువారం ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను ఈ తీర్థానికి అనుమతిస్తారు. ఈతీర్థానికి వెళ్లే యాత్రికులకు టీటీడీ అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో ఉప్మా, పాలు, కాఫీ, పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని భారత మాజీ క్రికెటర్ కె.శ్రీకాంత్ బుధవారం దర్శించుకున్నారు. తెల్లవారు జామున కుటుంబసభ్యులతో కలిసి ఆలయంలోకి వెళ్లిన ఆయన, అర్చన సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని, హుండీలో కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు శ్రీకాంత్‌కు తీర్థప్రసాదాలను అందజేశారు.

కాంగ్రెస్ కు విజయావకాశాలు : పల్లం రాజు

కాంగ్రెస్ సీనియర్‌నేత, మాజీ కేంద్రమంత్రి పల్లంరాజు బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయం ఎదుట ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ షర్మిల నాయకత్వంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, త్వరలో విజయావకాశాలు వస్తాయని భావిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. వైఎస్ షర్మిలను ఏపీ పిసిసి ఛీఫ్‌గా అధిష్టానం నియమించడం చాలా సంతోషంగా ఉందని, షర్మిల రాకతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తిరిగొచ్చిన భావన తమకు కలుగుతోందని అన్నారు. షర్మిలతో రాజశేఖర్ రెడ్డి కమిట్మెంట్, కార్యదీక్ష కనిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం అన్ని ఆలోచించి తీసుకున్న నిర్ణయానుసారం షర్మిల్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

నాణ్యమైన విద్య అందరి హక్కు

వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలుస్తాం..: సిఎం
సాక్ష్యాధారాలతోనే చంద్రబాబు అరెస్ట్



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి నగరంలోని తాజ్ హోటల్లో బుధవారం సాయంత్రం ఇండియా టుడే సమ్మిట్ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ రాజ్ దీప్ సర్దేశాయ్ నిర్వహించిన డెబిట్లో జగన్ మాట్లాడారు. పేదరికం తొలగించేందుకు చదువుపై పెట్టుబడి పెట్టడం మినహా మరోమార్గం లేదన్నది తన బలమైన నమ్మకమని అన్నారు. ఇండియా టుడే జర్నలిస్టులు తిరుపతిలోని ప్రభుత్వపాఠశాలను సందర్శించడం గొప్ప విషయమన్నారు. నాణ్యమైన విద్య అందుకోవడం ప్రతి ఒక్కరి హక్కు కావాలని ఆకాంక్షించారు. ఏపీలో విద్యారంగంలో సమూల మార్పులు, విద్యారంగంలో ఆంధ్ర మోడల్ తదితర అంశాల గురించి చర్చించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ తామే గెలుస్తామని సీఎం జగన్ ధీమా వ్యక్తం చేశారు. 'ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేశాం. ఏపీలో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్లకు చోటు లేదు. తమ పోటీ టీడీపీ, జనసేనతోనే ఉంటుంది. సర్వేల ఆధారంగానే ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నామని, వ్యతిరేకత ఉండటంతో కొందరికి టికెట్లు ఇవ్వడం లేదన్నారు. ప్రజలు మావైపే ఉన్నారని తిరుపతిలో ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్లో వ్యాఖ్యానించారు.

సాక్ష్యాధారాలతోనే చంద్రబాబు అరెస్ట్

చంద్రబాబు అవినీతి పాల్పడటంతోనే పోలీసులు అరెస్టు చేశారని సీఎం జగన్ స్పష్టం చేశారు. 'సాక్ష్యాధారాలు పక్కాగా ఉన్నాయి. వీటిని పోలీసులు కోర్టుకు అందించారు. అందుకే ఆయన జైల్లో 52 రోజులు ఉన్నారు. ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతను అరెస్టు చేసే సాహసం ఎవరూ చేయరు, కానీ చంద్రబాబు తప్పు చేశారు కాబట్టే మేము అరెస్ట్ చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ మా కుటుంబాన్ని విడదీసే ప్రయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తమ కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టిందని, అందులో భాగంగానే తన సోదరి షర్మిలాకు ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించి, తన పైకి ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. గతంలో మా బాబాయ్ వైయస్ వివేకానంద రెడ్డి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇచ్చి మాపై ప్రయోగించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు పాల్పడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసమే రాష్ట్రాన్ని విడదీసిందని తెలిపారు. విభజించి భావించడమే కాంగ్రెస్ నిత్య విధానమని అన్నారు. రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్ పార్టీ, ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉందని హెచ్చరించారు. తనను సీఎం పదవి నుంచి దింపేయడానికి తన సోదరి షర్మిల పదవి ఇచ్చి ప్రయోగించడం అన్యాయమన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోమంటే దిగిపోవడానికి కూడా సంతోషంగా ఉన్నానని చెప్పారు.

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

రేణిగుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుపతిలో నిర్వహించే ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొనడాని బుధవారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. సిఎంకు ఘనస్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా ఇంఛార్జి మంత్రి కె.నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, టూరిజం, సాంస్కృతిక, యువజన క్రీడలశాఖ మంత్రి ఆర్కె రోజా, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ విజయనంద రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, తిరుపతి, చిత్తూరు ఎస్పీలు పరమేశ్వర రెడ్డి, రిశాంత్‌రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, జాయింట్ కలెక్టర్ శుభం బనల్స్, చిత్తూరు, తిరుపతి, పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డెప్ప, యం.గురుమూర్తి, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రహ్మణ్యం, భరత్, పి.చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే, టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, చిత్తూరు, సత్యవేడు, కోడూరు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బి.మధుసూధన రెడ్డి, సంజీవయ్య, ఆరణి శ్రీనివాసులు, అదిమూలం, కె.శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ అభినయరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉన్నారు.

సిఎంకు సాదర వీడ్కోలు

ఇండియా టు డే ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో పాల్గొని బుధవారం రాత్రి 7గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి తిరుగు ప్రయాణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సాధారణ వీడ్కోలు లభించింది.

ముగిసిన నిరసన కార్యక్రమం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా రెండురోజుల పాటు చేపట్టిన నిరసన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈకార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి గిరిబాబు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా నెరవేర్చాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధత చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వైద్యఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి అంటూ రెండు రోజుల నల్లబ్యాడ్జి నిరసన, కార్యక్రమంను ఎస్‌వి వైద్యకళాశాల ఆవరణంలో, రుయా హాస్పిటల్, ఈఎస్ఐ ఆసుపత్రిలో ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు. తిరుపతి బ్రాంచ్ ప్రధానకార్యదర్శి కేసీ.సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు వీరకిరణ్, కోశాధికారి బాలసుబ్రమణ్యం, ఏపీ ఎన్జీవోస్ కోశాధికారి శ్రీనివాసులు, గిరికుమార్, చంద్రశేఖర్, భక్తవత్సలం, రాజరాజేశ్వరి, ఆస్థాన బేగం, భువనేశ్వర్ రాజు, లోకేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సౌకర్యాలు భేష్



విద్యాప్రమాణాలను పరిశీలిస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు భేష్‌గా ఉన్నాయని వివిధ రాష్ట్రాల విద్యాశాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన, వసతులపై విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యాశాఖ అధికారుల బందం బుధవారం తిరుపతిలోని ఎస్‌పిజెఎన్ మునిసిపల్ హైస్కూల్‌ను కమిషనర్ హరితతో కలిసి పరిశీలించారు. తరగతి గదుల్లో బోధిస్తున్న పాఠ్యాంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. డిజిటల్ బోర్డులు, నాడు- నేడు ద్వారా చేపట్టిన పనులు, ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామగ్రి తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్‌జేడీ వెంకటకష్ణ రెడ్డి, డీఈవో శేఖర్, ఎంఈవో బాలాజీ, హెచ్ఎం మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి అటవీ కార్మికుల నిరవధిక దీక్షలు

కరపత్రం విడుదల చేసిన సిఐటియు నేతలు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: టీటీడీలో పనిచేస్తున్న అటవీ కార్మికులు టైంస్కేల్ అమల కోసం 38నెలల నుండి నిరాహార దీక్షలు చేస్తున్న విషయం విధితమే. వీరి సమస్యలను టీటీడీ పట్టించుకోకపోవడంతో జనవరి 27వ తేదీ నుండి నిరవధిక దీక్షలు చేపట్టే కరపత్రాలను బుధవారం యశోదనగర్ లోని సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా టిటిడి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి.సుబ్రమణ్యం మాట్లాడుతూ 2019వ సంవత్సరంలో 362 మందికి టైంస్కేలు వర్తింప చేస్తావని బోర్డు చేసిన తీర్మానాన్ని అమలు చేయకుండా, రాజకీయ కక్షతో 162 మంది జూనియర్లను పర్మినెంట్ చేశారని అన్నారు. మిగతా 200 మందిని పర్మినెంట్ చేయకుండా కార్పొరేషన్‌లో కలపాలని టీటీడీ చేసిన నిర్ణయం ఇదెక్కడ ధర్మమని ప్రశ్నించారు. హైకోర్టు 200 మందిని పర్మినెంట్ చేయాలని ఆర్డర్ ఇచ్చిన, టిటిడి అమలు చేయకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. టీటీడీ అనుసరిస్తున్న ద్వంద వైఖరి సరైంది కాదని అన్నారు. టీటీడీ తీరును నిరసిస్తూ సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కందారపు మురళి ఆధ్వర్యంలో ప్రాణాలకు తెగించి కార్మికులు నిరవధిక దీక్షలకు దిగుతున్నారని పేర్కొన్నారు. టిటిడి చైర్మన్ అటవీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, ఫారెస్ట్ కార్మికులు ఈశ్వర్‌రెడ్డి, సురేష్, వేణు, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బుధవారం తిరుపతి పర్యటన సందర్భంగా ప్రతిపక్ష పార్టీల చెందిన నాయకులను పోలీసుల గహనిర్బంధం, ముందస్తు అరెస్టు చేశారు. తిరుపతి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఇంటి వద్ద. గహనిర్బంధం చేశారు. ఆమె ఎక్కడ పర్యటిస్తే అక్కడ మహిళా పోలీసులను మోహరించారు. అలాగే జనసేన పార్టీ నాయకుడు కిరణ్ రాయల్‌ని కూడా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్ తిరుపతి రాక సందర్భంగా ప్రతిపక్ష పార్టీలను అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. మరి కొంతమంది కార్యకర్తలను కూడా తీసుకోవడం దారుణం అన్నారు.

సమాచార శాఖ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫిషియో కార్యదర్శి టి.విజయ్ కుమార్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా సమాచారశాఖ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమిషనర్ జిల్లా సమాచారశాఖ అధికారులతో, సిబ్బందితో సమావేశమయ్యారు. జర్నలిస్ట్ హౌసింగ్ స్కీమ్ ఉత్తర్వులు అందిన తర్వాత జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించారా లేదా అని ఆరా తీశారు. అలాగే ప్రస్తుత హౌసింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వివరాలను పరిశీలించారు. జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మరోమారు అన్ని జిల్లాలకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సమాచార శాఖ అధికారులు వివరిస్తూ ఈనెల 3న జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన నిర్వహించామని ఇప్పటివరకు జిల్లాలో 666 అర్హత కలిగిన మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్లను అందించామని, జర్నలిస్ట్ హౌసింగ్ స్కీమ్ సంబంధించి ఇప్పటికే ఈ కార్యాలయానికి అందిన దరఖాస్తులు 583 జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులకు పరిశీలన నిమిత్తం పంపించడం జరిగిందని వివరించారు. జిల్లా కలెక్టర్ వారు ఇప్పటికే రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ఆ మేరకు పురోగతిలో ఉందని వివరించారు. కమిషనర్ వారి పర్యటనలో డిపిఆర్ఓ విజయ సింహారెడ్డి, ఎపిఓ, చిత్తూరు వెంకటరమణ, డివిజనల్ పిఆర్ఓ ఈశ్వరమ్మ, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'కౌటిల్య' శ్రీధర్‌కు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాయలసీమ విద్యారంగంలో, జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలలో విద్యార్థులు విజయానికి గత 17 సంవత్సరాలుగా విశేషకషి చేసినందుకు తిరుపతి ఎంఆర్.పల్లిలోని కౌటిల్య ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ శ్రీధర్ 'లైఫ్ టైం అచీవ్మెంట్' అవార్డుకు ఎంపిక అయ్యారు. ఈ అవార్డును హైదరాబాద్‌లోని 'ఆమ్ బిషన్స్' అనే జాతీయస్థాయి కెరీర్ కౌన్సిలింగ్ కన్సల్టెన్సీ కంపెనీచే తెలంగాణ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ద్వారా అందుకున్నారు. దీనిలో ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సాయి రామ్, అర్జున్, ఆంధ్ర, తెలంగానికి చెందిన అనేక విద్యావేత్తలు పాల్గొన్నారు. కౌటిల్య సంస్థ కోచింగ్ ద్వారా గత 17 సంవత్సరాలుగా, ఐఐఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్), నేషనల్ లా యూనివర్సిటీ, విదేశాలలో ప్రముఖ యూనివర్సిటీలలో విద్యార్థులు అడ్మిషన్ పొందుతున్నారు. వీరందరికి క్యాట్ (కామన్ అడ్మిషన్టెస్ట్), క్లాట్ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్), జిఆర్ఈ (గ్రాడ్యుయేట్ రికార్డు ఎగ్జామినేషన్స్) వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రవేశ పరీక్షలలో విజయవంతమైన కోచింగ్ కౌటిల్య ఇస్తోంది. దీంతో పాటు అనేక మంది డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులు బ్యాంకు, కేంద్ర ప్రభుత్వసంస్థలలో ఉద్యోగాలు సాధించారు. ఈ విశేషకషికి నిదర్శనంగా ఈ అవార్డుకు శ్రీధర్‌ను ఎంపిక చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లడుతూ కోచింగ్‌ని వ్యాపారదష్టితో మాత్రమే కాకుండా నిస్వార్ధంగా విద్యారంగానికి కృషి చేయడమే కౌటిల్య సంస్థ లక్ష్యమని తెలిపారు. అనేక మంది పేదవిద్యార్థులకు పోటీ పరీక్షల విషయంలో సహాయం చేయడం ద్వారా తమ సంస్థ విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడం తమకు గర్వ కారణమని తెలిపారు. కౌటిల్య సీనియర్ మేనేజర్ ఎంఎస్.రెడ్డి పాల్గొన్నారు.

తిరుపతిలో
'మహా హెచ్ డీ ప్లస్ సిమెంట్' ప్రారంభం



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంహెచ్ఐపిఎల్) ఐఎస్ఓ 9001 - 2015 సర్టిఫికెట్ కలిగి, దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సిమెంట్ కంపెనీలలో ఒకటైన మహా సిమెంట్ తిరుపతిలో మహా హెచ్ డీ ప్లస్ సిమెంట్‌ని ప్రారంభించింది. ఈ సందర్భంగా మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.సాంబశివరావు మాట్లాడుతూ రాయలసీమ మార్కెట్ కోసం తిరుపతిలో మహా సిమెంట్ మహా హెచ్‌డీప్లస్‌ని ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. బలం, మన్నిక, రూపకల్పనకు ఇది పర్యాయపదం అన్నారు. మహా హెచ్ డీ ప్లస్ సిమెంట్ పరిశ్రమలో ఒక కొత్త ప్రమాణాన్ని సెట్ చేస్తుందన్నారు. అసమానమైన బలం, మన్నిక, డిజైన్‌ను అందిస్తోందని చెప్పారు. ప్రతికూల వాతావరణంలో ఇది అత్యంత ప్రభావవంతంగా ఉంటుందన్నారు. అన్నిరకాల నిర్మాణ పనులకు ఇది అనువైన ఎంపిక అవుతుందన్నారు. నివాస భవనాలు, వాణిజ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది ఒక విజనరీ కలలకు ప్రతిరూపమని, పరోపకార సేవకు ఆయన స్ఫూర్తి ఎనలేనిదని ఆయనే డాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావు అన్నారు. ఆయన చేతుల మీదుగానే మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పురుడు పోసుకుందని మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జె.రంజిత్‌రావు ఆధ్వర్యంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

సంస్కృత విశ్వవిద్యాలయంలో
నూతన యువ టూరిజం క్లబ్ ప్రారంభం



ప్రజాశక్తి - క్యాంపస్: భారత ప్రభుత్వ పర్యాటక, సాంస్కతిక మంత్రిత్వశాఖ ఆదేశాలను అనుసరించి జాతీయ సంస్కత విశ్వవిద్యాలయంలో యువ టూరిజం క్లబ్‌ని ప్రారంభించడం జరిగింది. ఈ టూరిజం క్లబ్ ద్వారా భారతదేశం హెరిటేజ్ కల్చర్, వారసత్వ సంపద ఏదైతే ఉందో వాటిపైన యువకులకు ప్రత్యేకంగా తెలియజేసి, తద్వారా భారతదేశ సంస్కతి, సాంప్రదాయాలను యువత సంరక్షించాలనే సదుద్దేశంతో ఈక్లబ్‌ను ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ భారతి, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, తిరుపతి హబ్‌రీజనల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రమణ ప్రసాద్ విచ్చేసి, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జిఎస్.ఆర్ కష్ణమూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథులు ప్రొఫెసర్ డి.భారతి మాట్లాడుతూ పర్యాటకం ద్వారా మనకు ఎంతో విశేష జ్ఞానం వస్తుందని, ప్రత్యేకించి యువత భారతదేశంలో ఉన్నటువంటి అనేక వారసత్వ స్థలాలు, ప్రదేశాలు ఏవైతే ఉన్నాయో వాటి గొప్పతనాన్ని తెలుసుకొని ముందుకు సాగాలనేటువంటి సదుద్దేశంతో ఈనూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వర్ణించారు. విద్యార్థులందరూ ఈటూరిజం క్లబ్ ద్వారా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టివి.రాఘవాచార్యులు, రిజిస్ట్రార్ ఇన్చార్జ్ ప్రొఫెసర్ ఆర్.రమణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో అతిథి ఉపన్యాసం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: స్విమ్స్ కార్డియోథొరాసిక్ విభాగంచే ఆరోగ్య సంరక్షణలో నాణ్యత మెరుగుదల అనే అంశంపై స్విమ్స్ శ్రీపద్మావతి ఆడిటోరియంలో అతిధి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంచాలకులు డాక్టర్ ఆర్‌వి.కుమార్ మాట్లాడుతూ వైద్యులు, రోగుల ఆరోగ్య వివరాలు పొందుపరచడంలో సులభతరం చేయడానికి, ఆరోగ్య సంరక్షణ విధానాన్ని మెరుగుపరచడానికి, లోపాలను తగ్గించడానికి ఈ ఆరోగ్య సంరక్షణ విధానం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. డాక్టర్ ఇందు డెగ్లూకర్ యుకె. నుండి వచ్చి తను చేసిన సర్జరీల అనుభవాలను మనతో పంచుకోవడం ఆనందదాయకంగా వుందన్నారు. ముఖ్యఅతిథిగా యూనివర్శిటి హాస్పిటల్ ఆఫ్ వేల్స్, యుకెకి చెందిన ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఇందు డెగ్లూకర్ ఆరోగ్య సంరక్షణలో నాణ్యత మెరుగుదల అనే అంశంపై వివరిస్తూ.. ఆరోగ్య సంరక్షణ నాణ్యత అనేది పేషంట్స్ అవసరాల కోసం ప్రత్యేకమైన వైద్య సేవలను అందించడం, పేషంటు ఎటువంటి జాప్యం జరగకుండా మరణాల రేటు తగ్గించడం, వైద్య విధానంలో ఉత్తమ పద్ధతులను, క్లినికల్ ప్రాక్టీస్, మెడికల్ ప్రాక్టీస్ అందించి పేషంట్లు ఆరోగ్యాన్ని కాపాడే విధంగా వైద్యులు వైద్యం అందించాల్సిన అవసరం వుంటుందని, పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైద్య విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్ బిట్ల, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, సిటి సర్జరీ విభాగాధిపతి డాక్టర్ వినోద్ భాను, డాక్టర్ వనజాక్షమ్మ, డాక్టర్ మాధవి, కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రాణబంధు దాస్, డాక్టర్ సుచిత్ర, వైద్యులు, వైద్య విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత విద్యా మండలి బోర్డ్ ఆధ్వర్యంలో
నూతన విద్యార్థినులకు శిక్షణ



ప్రజాశక్తి -క్యాంపస్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యామండలి బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ యూనిసెఫ్ లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం శిక్షణ ధతి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్సిహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ హేమ చంద్రా రెడ్డి, ఉపకులపతి ఆచార్య డి.భారతి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఉన్నత విద్యామండలి బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ యూనిసెఫ్ లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ద్వారా రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి ఉన్నత విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు సమాజసేవలో పాల్గొని సమాజంతో మమేకమై సామాజిక సేవ చేయడమన్నారు. దీంట్లో భాగంగా విద్యార్థులు రెండు నెలల పాటు ఊరిలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్‌కు వెళ్లి 10 నుండి 15 మంది పిల్లలను గుర్తించి వారికి నుంచి నేర్పించి ప్రోత్సహించటం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి ముఖ్య కారణం సర్వేలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి పిల్లల లర్నింగ్ లెవెల్స్ చాలా తక్కువగా ఉండడం అన్నారు. ఐదు ఆరు తరగతుల విద్యార్థులకు రాయడం రాకపోవడం భవిష్యత్తులో దీని పరిణామాలు తీవ్రంగా ఉంటుందని దాని కొరకు పరిష్కారం దిశగా ఈప్రయత్నం జరుగుతోందన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థినులు ఎల్‌ఐపి ప్రోగ్రాంను వారివారి స్వగ్రామాలలో పూర్తి చేయడానికి అవసరమైన శిక్షణని బిసిడిఈ కన్సల్టెంట్స్ సిమ్రాన్ అండ్ తనుశ్రీ అందించారు. ఈ సమావేశంలో విద్యార్థినులకు హేమచంద్రరెడ్డి ఎంతగానో ప్రోత్సహించారు. దేవకుమార్- సెక్రటరీ సీఈఓ బిసిడిఈ, ప్రొఫెసర్ జె.కాత్యాయని బిసిడిఈ డైరెక్టర్, ప్రొఫెసర్ కిషోరి, డాక్టర్ ఎన్.శ్రీరజని, బి.విజయభాస్కర్ జాయింట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష, యూనిసెఫ్ అధికారులు శేషగిరి మధుసూదన్, వి.స్వాతిదేవ్, కల్పనా నోడల్ ఆఫీసర్, రమా డైరెక్టర్ శిక్షణ ఫౌండేషన్ పాల్గొన్నారు.

ఆక్రమణకు యత్నిస్తున్నారు..

● పోలీసులు రక్షణ కల్పించాలి ● భూ బాధితుల వేడుకోలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): 1996లో మంగళం పరిధిలోని చెన్నాయిగుంట గ్రామ లెక్కదాకలా సర్వేనెంబర్ 126/1లో గల దాదాపు మూడు ఎకరాల 60 సెంట్ల స్థలంలో ఐశ్వర్య ప్రాపర్టీస్ వారు తుడా అప్రూవల్ పొందిన ప్లాట్లను విక్రయించారని, ఎంవి వెంకటరమణ రెడ్డి(టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డికి వరుసకు వియంకుడు) తనకున్న పలుకుబడిని ఉపయోగించుకుంటూ మేము కొన్న స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని భూ బాధితులు మధు, పొన్నప్పన్, రామిరెడ్డి, విజయరామరాజు మరికొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బాధితులు తెలిపిన వివరాల మేరకు స్థల వివాదం కోర్టులో నడుస్తున్నా ఎంవి.వెంకటరమణారెడ్డి అదును చూసుకొని స్థలాన్ని చదును చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారని దీనిపై కోర్టు దృష్టికి తీసుకెళితే స్టే ఆర్డర్ ఇచ్చిందన్నారు. కోర్టులో వివాదం సద్దుమణికే వరకు స్థలంలో ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టాలని కోర్టులో వెంకటరమణారెడ్డి అంగీకరించారన్నారు. అయితే కోర్టు ఆర్డర్లను బేకాతలు చేస్తూ బుధవారం జెసిబి యంత్రంతో స్థలాన్ని చదును చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. వెంటనే జెసిబి అంతరాన్ని అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. కోర్టు ఆర్డర్‌ను లెక్కచేయకుండా అతిక్రమించిన వెంకటరమణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామన్నారు.


జెసిబిని అడ్డుకుంటున్న బాధితులు

నగదు లావాదేవీల్లో మంత్రికి సంబంధం లేదు

● మున్సిపల్ ఛైర్మన్ హరి


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ హరి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పుత్తూరు మున్సిపల్ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి జరిపిన నగదు లావాదేవీలతో మంత్రి రోజాకి ఎటువంటి సంబంధం లేదని, సత్య అనే వ్యక్తికి కౌన్సిలర్ భువనేశ్వరికి మధ్య లావాదేవీలేనని పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా మంత్రి రోజా ఖ్యాతిని మసకబారెందుకు టిడిపి, వైసీపీలోని కొంతమంది ఈ విధంగా భువనేశ్వరిని ఉసిగొలిపారని ఆరోపించారు. మంత్రి తన మానవతా దృక్పథంతో చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజాదరణ పొందారని, అభాగ్యులైన విద్యార్థులను ఉన్నత చదువులు చదివిస్తున్నారన్నారు. ప్రజాదరణ పొందిన మంత్రి రోజాపై కేవలం బురద జల్లడానికి ఈ ఒక్క నిరాధార అభియోగాన్ని మోపారని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శంకర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

భువనేశ్వరికి అండగా ఉంటాం...

● మంత్రి రోజాను భర్తరఫ్ చేయాలి: నరసింహ యాదవ్


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నరసింహ యాదవ్

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): దళితులను పదవి పేరుతో మోసం చేసి డబ్బులు కాజేసిన మంత్రి రోజాను భర్తరఫ్ చేయాలని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఛైర్మన్ పదవి ఆశ చూపి పుత్తూరు మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి నుండి లక్షల రూపాయలు దోచుకోవడం దారుణం అన్నారు. మంత్రిగా రోజా జిల్లాకు ఏ ప్రాజెక్టు తీసుకువచ్చారో చెప్పాలన్నారు. తన అనుచరులను అడ్డుపెట్టుకుని ఇసుక దందా, భూ దందాలు చేస్తూ కోట్లు వెనకేశారని ఆరోపించారు. పేదలను, దళితులను ఉద్ధరిస్తున్నామని చెప్పి ఇలా పదవుల కోసం లక్షల రూపాయలు దండుకోవడమేనా ఉద్ధరించడం అంటే అని ప్రశ్నించారు. వనమాలపేట నుండి పాదిరేడు అరణ్యం దాకా అవినీతి సామ్రాజ్యాన్ని రోజా విస్తరించారన్నారు. భువనేశ్వరికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని భరోసా ఇస్తున్నామన్నారు. మంగళంలో జరిగిన ఘటనపై పోలీసులు సుమోటోగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయం వెంకటరత్నం, దండు విజయ్, పెంచలయ్య, జయప్రకాష్, సుబ్బయ్య పాల్గొన్నారు.

రేపు పెట్రోల్ బంక్ ప్రారంభం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు కేంద్రంలో ఫైర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్నట్లు పుత్తూరు ఫైర్ ఆఫీసర్ నేతాజీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు.

30న వాహనాలు వేలం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఈ నెల 30న తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలో వాహనాలు వేలం నిర్వహిస్తున్నామని తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జ్ రవాణా శాఖ అధికారి ఆదినారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ముందుగా తనిఖీ చేసుకోవాలని, వేలం పాటలో పాల్గొనదలచిన వారు ధరావత్తు రూ.5,000 నగదు రూపంలో చెల్లించి పాల్గొనాలని పేర్కొన్నారు. తిరుపతి మంగళం డిపోలో 3మాక్సీ క్యాబ్లు, ఒక ఐచర్, ఒక మహీంద్రా, టాటా గూడ్స్ వాహనాలు, శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలో 2మహీంద్రా ఆటోలు, 1 బజాజ్ ఆటో, 1 మహీంద్రా మాక్సి క్యాబ్, 1 మోటార్ క్యాబ్ ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు 30న ఉదయం 11 గంటలకు వేలంలో పాల్గొనాలని సూచించారు.

వధూవరులకు పులివర్తి ఆశీర్వాదం

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): చంద్రగిరి పట్టణం కొత్తపేటకు చెందిన షబ్బీర్ ఇంట్లో బుధవారం శుభకార్యానికి చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కుమార్‌రాజా రెడ్డి, పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, షేక్‌గౌస్ బాషా, ఈశ్వర, శివకోటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నారాయణవనం జట్టు

ప్రజాశక్తి-నారాయణవనం: నారాయణవనం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం జరిగిన మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో నారాయణవనం వాలీబాల్ జట్టు విజేతగా నిలిచింది. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రాజు, ఎంఈవో గోవిందరాజులు, జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం శశికళ, బాయ్స్ హైస్కూల్ హెచ్ఎం సులోచన పాల్గొన్నారు.

రేపు 'విశ్వం'లో

సైనిక్ మోడల్ ప్రవేశ నమూనా పరీక్ష

ప్రజాశక్తి-క్యాంపస్: విశ్వం పాఠశాలలో శుక్రవారం సైనిక్ మోడల్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల అధినేత డాక్టర్ విశ్వనాథరెడ్డి తెలిపారు. 6, 9వ తరగతి ప్రవేశానికి జాతీయ స్థాయికి అనుగుణంగా నమూనా పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాలకు 86888 88802/03, 9399976999 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

సిఐటియులోకి వీవోఏలు

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట వీవోఏలు బుధవారం సీఐటీయూలో చేరారు. సుందరరామిరెడ్డి భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శివకవి ముకుందా, చాపల వెంకటేశ్వర్లు గోపాలయ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు వివోఏలు సిఐటియులో చేరడం మంచి పరిణామం అన్నారు. హక్కులను కలిసి సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బర్డ్ ఫొటోగ్రఫీ ప్రదర్శన

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూలోని జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బర్డ్ ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ విజయవంతంగా ముగిసినట్లు ఫొటోగ్రాఫర్ కిరణ్ కుమార్ అన్నారు. విభిన్న ఏవియన్ జాతులను ప్రదర్శించారు.

అంజమ్మ మృతికి నివాళి

ప్రజాశక్తి-పాకాల: మండలంలోని సామిరెడ్డిపల్లికి చెందిన మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి తల్లి అంజమ్మ మృతి చెందారు. చంద్రగిరి టీడీపీ వైసీపీ, టీడీపీ ఇన్‌ఛార్జ్‌లు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పులివర్తి నాని వేర్వేరు సమయాల్లో అక్కడకు చేరుకొని ఆమె మృతదేహానికి నివాళులు అర్పించారు.

టీడీపీ వస్తేనే గ్రామాల్లో సమస్యల పరిష్కారం: గాలి భాను

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని నగరి టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ అన్నారు. బుధవారం పట్టణంలోని 22వ వార్డులో 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జీవరత్నాయుడు. ధనపాల్, మాధవనాయుడు. చిన్నబాబు, యుగంధర్, కరుణాకరన్, కరుణయాదవ్, ఈశ్వరయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం


పాఠశాల వద్ద కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపావర్‌మెంట్ సెల్, జాతీయ సేవ విభాగం వారి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు అన్నారావ్సమ్మపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు ఉన్నత విద్యని అభ్యసించాలని, పదవ తరగతి తరువాత విద్యను ఆపకూడదని సూచించారు. భావి భారత పౌరులుగా ఎదుగుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. మంచి విషయాలను బావి భారత బాలికలకు జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా తెలియ సూచనలు చేసినందుకు గాను ఉపాధ్యాయులు కళాశాల చైర్మన్ మన్యం రామిరెడ్డి, మన్నెం రామసుబ్బారెడ్డి, మన్యం అరవింద్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ సేవా విభాగం ఆఫీసర్ ఎస్.చక్రిశ్రీధర్, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ జి.చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిరూరల్: ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ చైల్డ్ గ్రూప్ అండ్ చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ వారి సహకారంతో ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం రమేష్‌బాబు, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్య శర్మ, వినోద్ కుమార్, చిరంజీవులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: బాలికల ఆరోగ్యంగా ఉండడానికి మంచి పోషకాహారము తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి సూచించారు. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని మంగళం జడ్పీ హైస్కూల్లో బుధవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో డిపిఎమ్ఓ శ్రీనివాసులు, బాబు నెహ్రూరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాంపస్: ఎస్వీయూలోని వయోజన విద్యా విభాగం, ఆర్థిక శాస్త్ర విభాగం, ఉమెన్ స్టడీస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ఆర్థిక శాస్త్ర విభాగం సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో బాలిక దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.

కేవిబి పురం: మండల కేంద్రంలోని కస్తూర్బా ఉన్నత పాఠశాలలో ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఎంఈవో-2 రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య, కల్పలత, కిషోర్, సుస్మిత, వేణుగోపాల్, చంద్రశేఖర్, దేవేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

ప్రజాశక్తి-పాకాల: మండలంలోని కొత్త వడ్డిపల్లి, మద్దినాయినివారిపల్లి పంచాయతీకి చెందిన సుబ్రమణ్యం, రమేష్, రమణ, ప్రసాద్‌లు బుధవారం టీడీపీలో చేరారు. చంద్రగిరి టీడీపీ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని వారికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బోయపాటి నాగార్జునాయుడు, డేవిడ్ సురేష్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎల్‌డీవో వెంకట శేషయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రజల వద్ద నుంచి పలు సమస్యలను ఆయన స్వీకరించారు. వెనువెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం, ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'శ్మశాన స్థలానికి సర్వే చేపట్టాలి'

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: సర్వే చేసి శ్మశాన వాటిక స్థలాన్ని చూపాలని పుత్తూరు రూరల్ మండలం తడుకు పంచాయతీ రంగంట యానాది కాలనీ వాసులు అధికారులను కోరారు. బుధవారం దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ యానాదులు గత 70 ఏళ్లుగా తడుకు లెక్క దాకలలో యానాది కాలానికి ఉత్తరం భాగములో శ్మశానం అనుభవంలో ఉందన్నారు. ఈ విషయమై తహశీల్దార్ స్పందించి తక్షణమే సర్వే చేయాలని కోరారు. సుశీల, గిరి, బాలయ్య, కన్నెమ్మ, నాగరాజు, అశోక్, నాగమ్మ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం: ఆదిమూలం

ప్రజాశక్తి-నారాయణవనం: వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని శ్రేణులకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. బుధవారం నారాయణవనంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద పార్టీ నాయకులతో కలిసి ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. జగనన్న కోసం తోడేళ్ల గుంపుతో పోరాడేందుకు అందరూ సిద్ధం కావాలన్నారు. జగనన్నతో కలిసి నడిచేందుకు సిద్ధం కావాలని కోరారు.

చంద్రగిరి నుంచి బరిలో దిగుతా: బడి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నట్లు టీడీపీ నేత బడి సుధాయాదవ్ వెల్లడించారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం పుదిపట్లలోని ఆయన నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మాజీ మంత్రి గల్లా అరుణకుమారి శిష్యుడిగా నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులైయ్యానని చెప్పారు. 15రోజులుగా అన్ని పంచాయతీల్లో ఆత్మీయ కలయికలు నిర్వహించానని, ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల పేర్లు లేకుండా బేంచీలు, కార్యక్రమాలు చేపడుతున్నట్లు విమర్శించారు. ఇటీవల తన ఇంటికి వచ్చిన పాత్రికేయులను ఎమ్మెల్యే అవమానంగా మాట్లాడటం సమజసం కాదన్నారు. అభ్యర్థి ఎంపికలో టీడీపీ అధినేత ఇప్పటికే సర్వే ప్రారంభించారని, అందులో తనకు అనుకూలంగా సర్వే వచ్చి, తప్పకుండా ఎమ్మెల్యే బరిలో నిలుస్తానని స్పష్టం చేశారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తనను ఆదరించాలని కోరారు.


విలేకరులతో మాట్లాడుతున్న బడిసుధా యాదవ్

అంగన్వాడీల హామీలకు జీవో ఎక్కడ?

● ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుగుణమ్మ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడానికి అంగన్వాడీలు రోజుల తరబడి నిరసన చేసి ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో తిరిగి విధుల్లోకి చేరారని, అంగన్వాడీలకు ఇచ్చిన హామీలకు ప్రభుత్వం జీవో ఎందుకు విడుదల చేయలేదని తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ప్రశ్నించారు. బుదవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల 11 డిమాండ్లలో 10డిమాండ్లను పరిష్కరిస్తామని మాట చెబితే సరిపోతుందా అన్నారు. సీఎం జగన్ 'నా అక్క చెల్లెమ్మలకు' అంటూనే మహిళలను మోసం చేశారన్నారు. 45 ఏళ్లకే పెన్షన్ అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి చేయూత పథకం అంటూ దగా చేయడం మోసం కాదా అన్నారు. టిడిపి జనసేన పొత్తును ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి శాలివాహన తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు ఆముదాల తులసీదాస్, నాయకులు బ్యాంకు శాంతమ్మ, డాక్టర్ స్వప్నప్రియ, జాహ్నవి, అనిత, యశోద తదితరులు పాల్గొన్నారు.


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

అతి వేగం ప్రమాదకరం: వెహికల్ ఇన్స్‌పెక్టర్

ప్రజాశక్తి-రామచంద్రపురం: విద్యార్థులు వాహనాలను నడిపేటప్పుడు ప్రమాదాలకు గురికాకుండా వేగం వద్దు.. ప్రాణమే ముద్దు.. అనే విధంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని తిరుపతి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కుసుమ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని వెంకట్రామాపురంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు సమాధాన నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.నిరంజన్ బాబు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ వేగం కన్నా ప్రాణం మిన్న అన్న చందాన పరిమిత వేగంలో వాహనాలు నడపాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అకస్మాత్తుగా ఏమైనా ప్రమాదాలు సంభవిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కుసుమను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సుమలత, బోధన సిబ్బంది పాల్గొన్నారు.


వెహికల్ ఇన్స్‌పెక్టర్‌ను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

దేశ భక్తిని పెంపొందించుకోవాలి

● గూడూరు రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గూడూరుటౌన్: దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల గురించి నేటి తరం చిన్నారులకు ఉపాధ్యాయులు తెలియజేసి దేశభక్తిని పెంపొందించాలని గూడూరు రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ఏబీవీపీ సేవా భారతి ఆధ్వర్యంలో 75 అడుగుల జాతీయ జెండాను విద్యార్థులు భారత్ మాతాకు జై అంటూ నినాదాలతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీని రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మల్లికార్జున, రూపవతి నిఖిత, చిన్న శివశంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.


ర్యాలీ చేపడుతున్న విద్యార్థులు

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: చెవిరెడ్డి

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి), పాకాల: మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. బుధవారం చంద్రగిరి, పాకాల మండలంలో వైఎస్సార్ ఆసరా నిధులు విడుదలపై స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. వారికి ఆసరా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం చూడలేదు.. మతం చూడలేదు.. ఏ పార్టీకి చెందిన వారని అసలే చూడలేదు.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చి ఆదర్శ సీఎంగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు.

'వైఎస్సార్ ఆసరా' పెద్ద టోకరా

● మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: వైఎస్సార్ ఆసరా పెద్ద టోకరా పథకమని గత టిడిపి ప్రభుత్వంలో కోటి 24 లక్షల మంది మహిళలు ఉంటే ఇప్పుడు 50లక్షల మంది డ్వాక్రా మహిళలను తగ్గించారని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో కోటి 24లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి రూ.20వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు కేవలం 74లక్షల మందికి మాత్రమే ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తున్నారని వెల్లడించారు. నిత్యవసరకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తెలిపారు. సమావేశంలో నాయకులు శివకుమార్, కోటేశ్వరరావు, సురేంద్రబాబు, చిరంజీవి, సునీల్, భారతి, శివ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గల్లంతైన యువకుడి మృతి

● నాలుగు రోజుల తరువాత చెరువులోంచి వెలికితీత

ప్రజాశక్తి-యర్రావారిపాళ్యం: చేపల చెరువు వద్ద గల్లంతైన యువకుడు మృత్యువాత పడ్డారు. నాలుగు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు బుధవారం రెస్క్యూ టీం సహకారంతో యువకుడి మృతదేహాన్ని వెలికితీశారు. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని చింతగుంట పంచాయతీ ఆదిఆంధ్రవాడకు చెందిన గణేష (26) గత శనివారం అదే గ్రామానికి చెందిన మరికొందరితో కలిసి చేపల వేటకని స్థానిక రెడ్డిచెరువు వద్దకు వెళతాడు. అక్కడి వారు చేపల వేటకు రావద్దని చెప్పి వారు చేపలవేటకు వెళ్లిపోతారు. వేట పూర్తి చేసుకొని తిరిగి వచ్చే సమయానికి గణేష్ బట్టలు మాత్రమే గట్టుపై ఉండడంతో పరిసరాల్లో వ్యతికినా కనిపించక పోవడంతో జరిగిన విషయాన్ని గ్రామస్తులకు చెబుతారు. ఆదివారం వరకు గాలించి ఆచూకీ తెలియపోవడంతో కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు చెరువులో మునిగి ఉంటాడనే అనుమానంతో ముమ్మర గాలింపు చేపట్టారు. అప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో తిరుపతి, పీలేరు ఫైర్ సిబ్బంది సహకారంతో చెరువును గాలించారు. బుధవారం రెస్క్యూటీం గణేష్ మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహం కుళ్లిపోయి ఉండడంతో పీలేరు పోలీసులు సంఘటనా స్థలానికే వచ్చి పోస్టుమార్టం చేశారు. గణేష్ మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎస్ఐ ఈశ్వరయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-చిట్టమూరు: మండలంలోని గిరిజన కాలనీ సమీపంలోని బైపాస్ రోడ్డు వద్దనున్న చెరువులో సుమారు 8 ఏళ్ల బాలుడి మృతదేహం నీట తేలింది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనుమానాస్పదంగా గుర్తు తెలియని స్థితిలో బాలుడి మృతదేహం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ దొంగ అరెస్ట్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ద్విచక్ర వాహనాలను అపరించే దొంగను అదుపులోకి తీసుకొని, తన వద్ద నుంచి10 లక్షల విలువ గల 16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు అలిపిరి సీఐ అబ్బన్న వెల్లడించారు. అలిపిరి పోలీస్‌స్టేషన్లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సత్యసాయి జిల్లా, నల్లచెరువు మండలం, దావాండ్లపల్లికి చెందిన డేరంగుల గజేంద్ర (22) తిరుపతి పరిసరాల ప్రాంతాల్లో రెండు నెలల్లోనే 16 ద్విచక్ర వాహనాలను అపహరించాడు. ఇతర పై నిఘా పెట్టిన పోలీసులు బుధవారం చాక చకంగా అదుపులోకి తీసుకొని, ద్విచక్ర వాహనా లను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

కాంగ్రెస్ సభను

జయప్రదం చేయండి: చింతామోహన్


వార్డు ప్రజలతో మాట్లాడుతున్న చింతామోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో ఈనెల 28న నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ సభను జయప్రదం చేయాలని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం మార్పు కావాలి- కాంగ్రెస్ రావాలి కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరంలోని పలు వార్డులలో ఉదయం నుండి ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాలని ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. తిరుపతిలో నిర్వహించే సభకు ముఖ్య అతిథులుగా నూతన పిసిసి అధ్యక్షులు షర్మిల హాజరవుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపి గౌడ్, రవి, శాంతియాదవ్, ప్రభాకర్, మునిశోభ, జావేద్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వరదయ్యపాళ్యం: వరదయ్యపాళ్యం నూతన ఎస్ఐగా ప్రతాప్ నియమితులైయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి, భద్రతలు కాపాడతానన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని స్పష్టం చేశారు. కాగా ఎస్ఐ ప్రతాప్ నంద్యాల జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న నాగార్జునరెడ్డికి ఇంకా స్టేషన్‌ను కేటాయించలేదు.

ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడలు: ఎంపీడీవో

ప్రజాశక్తి- గూడూరుటౌన్: గ్రామస్థాయి క్రీడాకారుల్లోని ప్రతిభ వెలికి తీసేందుకే ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం గూడూరులో నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయి పోటీలు జరుగుతాయన్నారు. ఇక్కడ విజేతలు జిల్లా స్థాయికి ఎంపికవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ శివ, వాకాడు ఎంపీడీవో గోపినాథ్ పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో జనవరి 26వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరిపాలన భవనం వెనక వైపున గల పరేడ్ మైదానంలో టీటీడీ కార్యనిర్వహణాధికారి ఎవి.ధర్మారెడ్డి ఉదయం 8.30గంటలకు జాతీయ జెండాను ఎగురవేస్తారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-రేణిగుంట: మండలంలోని చైతన్యపురం ఎస్టీ కాలనీలో రాస్ మహిళా జ్యోతి, టాటా ట్రస్ట్, ఎస్వీ వెంకటేశ్వర క్యాన్సర్ హాస్పిటల్, పద్మావతి మహిళా వర్సిటీ ఉమెన్స్ స్టడీ సెంటర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో టాటా ట్రస్ట్ డాక్టర్ వెంకయ్య బాబు, హేమంత్ కుమార్, రెడ్డికుమారి, మెహతాజ్, అమరావతి, రాస్ కెవికె సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాస్, రమేష్ రెడ్డి, శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఉమెన్స్ స్టడీ సెంటర్ ప్రొఫెసర్ హైమావతి, ట్రస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్ గిరి ప్రసాద్, అన్బలగన్, జ్యోతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చీడపీడల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి: ఏడీఏ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: వరిలో చీడల నివారణకు సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం ఏ.డి.ఏ భాస్కరయ్య అన్నారు. బుధవారం మండలంలోని పెద్దమిట్టకండ్రిగ గ్రామంలో ఆత్మ సహకారంతో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చలికాలం కావడంతో మంచు ఎక్కువగా కురుస్తుండటం వలన వరిలో జింకు లోపం, అగ్గితెగులు, దోమపోటు, పండుతెగులు వంటివి వరి పైరును ఆశించడానికి అవకాశాలు నిండుగా ఉంటాయని తెలిపారు. వీటి నివారణకు సంబంధిత వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రసాయనాలను పిచికారి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ ఏ.డి రమేష్‌రెడ్డి, శ్రీకాళహస్తి మండల వ్యవసాయ అధికారి సుధాకర్‌రెడ్డి, రామాపురం పంచాయతీ సర్పంచ్ బాలిరెడ్డి, సిబ్బంది బాలు నాయక్, రైతులు పాల్గొన్నారు.

In The Court of The Principal Senior Civil Judge: Tirupati
Sucession O.P.No. 8/2023

Nagatham Lakshmi and Others ...Petitioners
V/s
The Branch Manager, State bank of India, Chandragiri ...Respondent

GENERAL NOTICE TO PUBLIC

The Above petitioners residents of Jamandla street, New pet, Chandragiri, Tirupati district, Vidya nagar colony, Perur, Tirupati rural district and Gopal raju colony and panta street, Tirupati district, filed the above petition against the respondent to grant succession certificate to exgrtia amount of Rs.1,03127.61 from the respondent after demise of N.Lakshmamma on 03.11.2023. So the above petition is posted to **20.02.2024** at 10.30 A.M. to grant succession certificat in favour of the petitioners to recover the amount from the respondent. If anybody got objection in granting the succession certificate to the petitioners as legal heirs of N.Lakshmamma, in recovering the amount from the respondent, they can file objections in the court either in person or through their counsel, otherwise the matter will be decided on the records availbale in the file.

Date of Hearing: 20.02.2024

M.SREEDHAR REDDY, Advocate, D.No.402, sathvik residency, Vidya Nagar colony extension, Tirupati. Cell: 9885945090

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: PUTTUR
E.P. No. 16 / 2023

BETWEEN:-
N. Chiranjeevulu ..... Decree Holder
And:-
B. Murali ....Judgment Debtor
To
B. Murali, S/o B. Ankaiah,
Residing at D.No. 5-109,
Chinnabba Naidu Kandriga Village,
Nandimangalam Post, Puttur Mandal,
Tirupati District.

NOTICE TO THE JUDGMENT DEBTOR

Please take Notice that the above execution petition filed by the D.Hr. against you on the file of the Hon'ble Senior Civil Judge, Puttur. The said case is posted for your notice on 07-02-2024. If you failed to appear in person or through an Advocate on 07-02-2024 at 10.30 AM before the said court, thus the matter will be decided as ex-parte.

This is the order of the Hon'ble Court.

SRI B. V. CHALAPATHI, ADVOCATE FOR D.HR., PUTTUR.

In the Court of Principal Senior Civil Judge of Tirupati
S.O.P. No.1 of 2024

Between:
B.Vanaja & 2 Others ... Petitioners
And
M/s IIFL Securities Ltd., Rep. Its Registered Signatory ...Respondents

NOTICE

Please take notice that the petititoners have filed the above succession O.P. against the Respondents for succession certificate. The above matter is posted to 26.02.2024 for your appearance in person or through counsel at 10.30 am on 26.02.2024 in the above court (P.S.J.C., TPT). If you failed to appear the matter will be decided exparte.

//BY ORDER OF THE COURT//

Date of Hearing : 26.02.2024

G.JANARDHANA
K.RAMESH,
Advocates, Tirupati, Cell: 9908837456